RNI-TELTEL/2017/72695

9 డిసెంబర్ 2022

# శుభ తెలంగాణ

శుక్రవారం | మేడ్చల్

సంపుటి : 5, సంచిక :280

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.

## నేడు బీఆర్ఎస్ ఆవిర్భావ కార్యక్రమం..




**హైదరాబాద్(శుభతెలంగాణ):** తెలంగాణ రాష్ట్ర సమితి భారత రాష్ట్ర సమితిగా మారిన నేపథ్యంలో రేపు తెలంగాణ భవన్‌లో ఆ పార్టీ ఆవిర్భావ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. మధ్యాహ్నం 1:20 గంటలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరగనుంది. ఈ వేదిక నుంచి బీఆర్ఎస్ జెండాను కేసీఆర్ ఆవిష్కరించనున్నారు. బీఆర్ఎస్ ఆవిర్భావ కార్యక్రమంలో భారీ ఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొనాలని కేసీఆర్ పిలుపునిచ్చారు.

బీఆర్ఎస్ ఆవిర్భావ కార్యక్రమానికి పార్టీ కార్యవర్గ సభ్యులు, పార్టీ జిల్లాల అధ్యక్షులు, మంత్రులు,

-మిగతా 2లో




## టీఆర్ఎస్ ఇక బీఆర్ఎస్

### కేంద్ర ఎన్నికల సంఘం ఆమోదం

- భారత రాష్ట్ర సమితిగా మారిన టీఆర్ఎస్
- అక్టోబరు 5న కేసీఆర్ ప్రకటన
- ఈసీకి లేఖ
- తాజాగా ఆమోదం తెలిపిన ఈసీ

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ రాష్ట్ర సమితి భారత రాష్ట్ర సమితిగా మారింది. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చాలని ఈ ఏడాది దసరా పర్వదినం రోజున ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పార్టీ తరఫున కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసిన విషయం విదితమే. ఎట్టకేలకు కేసీఆర్ రాసిన లేఖపై కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. టీఆర్ఎస్‌ను

-మిగతా 2లో



## కేసీఆర్‌కు ఆ అర్హత ఉందా?

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** నాడు రక్తం ఏరులై పారినా మెట్రో నిర్మాణం వద్దన్న వ్యక్తికి.. నేడు ఎయిర్ పోర్టు మెట్రోకు శంకుస్థాపన చేసే అర్హత ఉందా? అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రశ్నించారు. ఇవాళ మీడియాతో మాట్లాడిన ఆయన మెట్రో ఫేజ్ - లో భాగమైన ఓల్డ్ సిటీ మెట్రో పనులను ఎప్పుడు ప్రారంభిస్తారన్నారు. MMTS ఫేజ్ - ప్రాజెక్టుకు ఇవ్వవలసిన నిధులను ఎప్పుడు చెల్లిస్తారని రాష్ట్ర ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. 8 సంవత్సరాలలో రూ. 800 కోట్ల ప్రాజెక్టును పూర్తి చేయటానికి సహకరించని కేసీఆర్, రూ. 6,250 కోట్ల ప్రాజెక్టును 3 సంవత్సరాలలో

-మిగతా 2లో

## గుజరాత్‌లో బీజేపీ, హిమాచల్‌లో కాంగ్రెస్

### గుజరాత్‌లో మళ్లీ కమలం హవా

### హిమాచల్‌ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల ఓట్ల లెక్కింపు ముగిసిం ది. గుజరాత్ లో 156 సీట్లను గెలుచుకుని బీజేపీ చరిత్ర సృష్టిం చగా, హిమాచల్ ప్రదేశ్ లో 40 సీట్లు సాధించి కాంగ్రెస్ అధికారాన్ని చేజిక్కించు కుంది. గుజరాత్ లో బీజేపీ 156 సీట్లు గెలుచుకు ని వరుసగా ఏడోసారి అధికారాన్ని చేపట్టనుంది. గుజరాత్ మళ్లీ బీజేపీదేనని ఎగ్జిట్ పోల్స్ విశ్లేషించినా.. అంచనాలను మించి బీజేపీ సీట్లను గెలుచుకుంది. కాంగ్రెస్ 17 సీట్లు

-మిగతా 2లో

## రాష్ట్రానికి రామరాజ్యం కావాలి..

## రజాకారుల రాజ్యం పోవాలి

### రూ. 5లక్షల కోట్లు అప్పు చేసినా జీతాలిచ్చే పరిస్థితి లేదు

**జగిత్యాల (శుభ తెలంగాణ):** పేదోళ్ల ఆత్మబలిదానాలతో ఏర్పడ్డ తెలంగాణలో పెద్దోడు రాజ్యమేలుతున్నాడని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ విమర్శించారు. కేసీఆర్ కుటుంబం తెలంగాణ కోసం ఎలాంటి త్యాగం చేయలేదన్నారు. తెలంగాణ ఉద్యమంలో త్యాగం చేసింది పేదోళ్లు.. బలిదానమైంది పేదోళ్లేనని చెప్పారు. ప్రజా సంగ్రామ పాదయాత్రలో భాగంగా కోరుట్ల నియోజకవర్గంలోని రాఘవపేటకు వెళ్లిన బండి సంజయ్ గ్రామంలోని బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి.. నివాళు లర్పించారు.

అనంతరం రాఘవపేట గ్రామ ప్రజలను ఉద్దేశించి బండి సంజయ్ ప్రసంగించారు. ముఖ్యమంత్రి కేసీఆర్.. ప్రజలకు నమ్మకద్రోహం చేశారంటూ మండిపడ్డారు. డిస్కమ్ లు రూ.60 వేల కోట్ల నష్టాల్లో ఉన్నాయని, ప్రభుత్వ కార్యాలయాల నుంచి డిస్కమ్ లకు రూ.18 వేల కోట్లు బకాయి ఉందని తెలిపారు. రూ.5 లక్షల కోట్ల అప్పు చేసినా



ఉద్యోగులకు జీతాలు ఇచ్చే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త పెన్షన్లు, కొత్త రేషన్ కార్డుల జారీ ఎక్కడని ప్రశ్నించారు. 100 రోజుల్లో ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానన్న కేసీఆర్.. ఆ హామీని ఎందుకు నిలబెట్టుకోలేదని బండి సంజయ్ ప్రశ్నించారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరవాలా..? వద్దా? అని ప్రశ్నించారు.

-మిగతా 2లో



## వడ్ల కొనుగోలుపై కేంద్రం అవహేళన మాటలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వడ్లు కొనమంటే నూకలు తినాలని తెలంగాణ ప్రజల్ని కేంద్రం అవహేళన చేసిందని మంత్రి హరీశ్ రావు అన్నారు. ఎన్ని కష్టాలు వచ్చినా రైతు బంధు ఆపొద్దని కేసీఆర్

-మిగతా 2లో

## తెలుగు రాష్ట్రాలు మళ్లీ కలవడం అనేది తెలివి తక్కువ వాదన

- ఉమ్మడి రాష్ట్రం తమ విధానం అన్న సజ్జల
- మీడియా సంచలనాల కోసమేనన్న జగదీశ్ రెడ్డి
- చరిత్రను వెనక్కి తిప్పలేరని స్పష్టీకరణ



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రెండు తెలుగు రాష్ట్రాలు కలిసిపోతే మొదట స్వాగతించేది వైసీపీయేనని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యల పట్ల తెలంగాణ మంత్రి జగదీశ్ రెడ్డి స్పందించారు. విడిపోయిన రాష్ట్రాలు మళ్లీ కలవడం అనేది తెలివి తక్కువ వాదన అని స్పష్టం చేశారు. ఒకవేళ సజ్జల చెప్పినట్టే జరిగితే ఏపీ తమకు కావాలని మద్రాస్ వాళ్లు కూడా అడగొచ్చని, భారతదేశం తమకు కావాలని ఇంగ్లండ్ మళ్లీ అడగొచ్చని వ్యంగ్యం ప్రదర్శించారు. ఇవన్నీ అర్థం లేని వాదనలని, మీడియా సంచలనాల కోసం తప్ప ఈ వాదనలో ప్రయోజనంలేదని

-మిగతా 2లో

## విజన్, వికాసానికే ప్రజలు పట్టం కట్టారు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** విజన్, వికాసానికే ప్రజలు పట్టం కట్టారని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్నారు. జేపీ నడ్డా నేతృత్వంలో గుజరాత్ లో కమల దళం ఎలా వికసించిందో, ఎలా విజయం సాధించిందో మనం ఇవాల్టి ఫలితాల్లో చూశామని పేర్కొన్నా రు. యూపీలోని రాంపూర్ లోనూ బీజేపీ గెలి చిందని గుర్తు చేశారు. ఢిల్లీలోని బీజేపీ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన విజయోత్సవ సమావేశంలో ప్రధాని మాట్లాడారు. "ఈసారి గుజరాత్ కమాల్ చేసింది. అందుకుగానూ గుజరాత్ ప్రజలకు నా ధన్యవాదాలు. నరేంద్ర మోడీ రికార్డును ఈసారి అసెంబ్లీ పోల్ లో భూపేంద్ర బద్దలు కొట్టాలన్నాను. గుజరాత్ ప్రజలు అదే చేసి చూపించి కొత్త చరిత్రను లిఖించారు" అని ఆయన వ్యాఖ్యానించారు. సంచలన నిర్ణయాలు, సాహసోపేత నిర్ణయాలు తీసుకునే ధైర్యం బీజేపీకి మాత్రమే ఉందని, అందుకే ప్రజలు బీజేపీ వెంట నడుస్తున్నారని చెప్పారు. "1 శాతం కంటే తక్కువ ఓట్ల తేడాతో మేం హిమాచల్ ప్రదేశ్ లో గెలిచే అవకాశాన్ని కోల్పోయాం. బీజేపీని గెలిపించేందుకు ప్రజలు ఎంతో ప్రయత్నించారని దీన్నిబట్టి తెలిసింది. ఫలితం ఎలా ఉన్నా సరే.. కేంద్ర సర్కారు నుంచి హిమాచల్ అభివృద్ధికి కృషి చేస్తాం" అని మోడీ తెలిపారు. ఎన్నికలు




సమర్థంగా నిర్వహించినందుకు ఎన్నికల సంఘానికి ధన్యవాదాలు తెలిపారు.

## ఆప్ ఇక జాతీయ పార్టీ

**హైదరాబాద్(శుభతెలంగాణ):** బీజేపీ కి కంచుకోటలా ఉన్న గుజరాత్ ను ఛేదించడంలో తాము విజయం సాధించామని ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. రానున్న రోజుల్లో తాము అక్కడి నుంచి విజయం సాధించేందుకు ఇవాళ వచ్చిన ఫలితాలు బలమైన పునాదులు వేశాయన్నారు. ఎన్నికల ఫలితాలపై ఢిల్లీలో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడారు. "మేం ఎవరి పైనా విమర్శలు

-మిగతా 2లో




## రామచంద్ర భారతికి బెయిల్...



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ లో నమోదైన ఓ కేసులో రామచంద్ర భారతికి నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసింది. రూ.10 వేల నగదు చొప్పున రెండు పూచీకత్తులను సమర్పించాలని నాంపల్లి కోర్టు ఆదేశించింది. నందకుమార్ కు 14 రోజుల జ్యుడీషియల్ రిమాండు విధించింది. దీంతో నందకుమార్ ను చంచల్

-మిగతా 2లో

## కవితపై నుంచి దృష్టి మరల్చేందుకు కేసీఆర్ వైసీపీ నేతలతో కలిసి కుట్ర చేస్తున్నారు

- ఉమ్మడి ఏపీకే తమ ఓటు అన్న సజ్జల
- స్పందించిన బండి సంజయ్
- రెండు రాష్ట్రాల సీఎంలు డ్రామాలు ఆడుతున్నారని విమర్శలు
- తెలంగాణ సెంటిమెంట్ రగిల్చే ప్రయత్నమని ఆరోపణ

రాష్ట్ర విభజనకు తాము వ్యతిరేకమని, ఇప్పటికీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నే కోరుకుంటామని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై తెలంగాణ బీజేపీ చీఫ్ బండి సంజయ్ స్పందించారు. సజ్జల

-మిగతా 2లో

## హిమాచల్ ప్రజలకు కాంగ్రెస్ అత్యుత్తమ పాలన అందిస్తుంది



**హైదరాబాద్ :** హిమాచల్ ప్రదేశ్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి స్పందించారు. హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ అద్భుతమైన విజయం సాధించిందని సంతోషం వ్యక్తం చేస్తూ ట్వీట్ చేశారు. హిమాచల్ ప్రదేశ్ ప్రజలకు, కాంగ్రెస్ నాయకులకు రేవంత్ రెడ్డి ట్విట్టర్ లో అభినందనలు తెలిపారు. అద్భుతమైన విజయం కోసం పార్టీ నాయకులు, కార్యకర్తలు చాలా బాగా కృషి చేశారని రేవంత్ రెడ్డి కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ హిమాచల్ ప్రదేశ్ ప్రజలకు అత్యుత్తమ పాలనను అందజేస్తుందని అన్నారు. ప్రజల జీవితాల అభివృద్ధికి కృషి చేస్తుందని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

# రాష్ట్రానికి రామరాజ్యం కావాలి.. రజాకారుల రాజ్యం పోవాలి

-మొదటి పేజి తరువాయి

క్యాసినో, సారా దందాలు కేసీఆర్ బిడ్డ కవితవేనని ఆరోపించారు. దొంగ దందాలు చేయడానికి లక్ష కోట్లు పెడతారు గానీ రూ. 250 కోట్లు పెట్టి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపించలేరా? అని ప్రశ్నించారు. ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే బాధ్యత తమదేనని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక తప్పనిసరిగా తెరిపిస్తామని హామీ ఇచ్చారు. ప్రధాని మోడీని కలిసి, ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే బాధ్యత తమదేనన్నారు.

దేవుడికే శఠగోపం పెట్టినోడు కేసీఆర్ అని ఆరోపించిన బండి సంజయ్ వేములవాడ ఆలయ అభివృద్ధికి రూ.100 కోట్లు ఇస్తానని చెప్పి ఇవ్వలేదన్నారు. బాసర ఆలయ అభివృద్ధికి రూ. 120 కోట్ల ఇస్తానని చెప్పి ఒక్కపైసా ఇవ్వలేదన్నారు. ఇప్పుడు కొండగట్టుకు రూ.100 కోట్లు ఇస్తానని అంటున్న కేసీఆర్.. ఆయన కూతురు స్థలం కొన్నారు కాబట్టే 100 కోట్లని అంటున్నారని ఆరోపించారు. "ధర్మపురి గోదావరి పుష్కరాలప్పుడు ఏమైనా వసతులు కల్పించారా..? రాఘవపేటలో 24 గంటల ఉచిత కరెంటు వస్తుందా..? లిక్కర్ దందా... దొంగ దందా చేసిన కేసీఆర్ బిడ్డను, పట్టకపోవాలా..? వద్దా?.. సారా దందా చేసిన కవితను అరెస్టు చేస్తే... రాఘవపేట ప్రజలు ధర్నా చేయాల్నా..? వద్దా..? అంటూ బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు.

**రైతులకు 24 గంటల కరెంటు నిజమని నిరూపిస్తే రాజకీయ సన్యాసం**

కేసీఆర్ రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వడం నిజమని నిరూపిస్తే రాజకీయ సన్యాసం తీసుకుంటానని బండి సంజయ్ సవాల్ విసిరారు. రైతులకు 24 గంటల కరెంటు ఇవ్వడం లేదని తాను నిరూపిస్తే..కేసీఆర్ రాజకీయ సన్యాసం తీసుకుంటారా..? అని ప్రశ్నించారు. ప్రజల కోసమే తాను పోరాడి జైలుకు వెళ్లానని బండి సంజయ్ అన్నారు.

**కోర్టు అనుమతితో పాదయాత్ర**

ప్రజా సంగ్రామ యాత్రను అడ్డుకునే ప్రయత్నం చేస్తే.. కోర్టు అనుమతితో పాదయాత్ర చేస్తున్నామని బండి సంజయ్ తెలిపారు. 'భాషలో నాకు కేసీఆరే గురువు. అందుకే గురుదక్షిణ తీర్చుకుంటున్నాను' అని చెప్పారు. కేసీఆర్ కు రెస్ట్ ఇవ్వాల్సిన సమయం వచ్చిందని.. మరోసారి అవకాశం ఇవ్వొద్దని బండి సంజయ్ కోరారు. రాష్ట్ర ప్రజల బతుకులు బాగుపడాలంటే... భారతీయ జనతా పార్టీకి అవకాశం ఇవ్వాలన్నారు. నిధులు, నియామకాలు, సంక్షేమ పథకాలు అమలు కావాలంటే.. మోడీ లాంటి నాయకత్వం కావాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒక్క నెలలోనే రోజ్ గార్ మేలా పేరుతో లక్షా 46 వేల ఉద్యోగాలను ఇచ్చిందన్నారు. రాష్ట్రంలో ఒక్కరికైనా తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందా..? పోడు భూముల సమస్యను పరిష్కరించారా..? అని ప్రశ్నించారు. రైతుబంధు, దళితులకు మూడెకరాలు, దళిత బంధు ఎంతమందికి ఇచ్చారని ప్రశ్నల వర్షం కురిపించారు.

**తెలంగాణకు రామరాజ్యం కావాలి.. రజాకారుల రాజ్యం పోవాలి**

తెలంగాణకు రామరాజ్యం కావాలని.. రజాకారుల రాజ్యం పోవాలని బండి సంజయ్ అన్నారు. ఖాసిం చంద్రశేఖర్ రజ్వీ పాలనకు చరమగీతం పాడాలని కోరారు. కేసీఆర్ కు మీటర్ పెట్టినం కాబట్టే, కేసీఆర్ బిడ్డ కవిత బండారం బయటపడిందన్నారు. మోడీ పేరు చెప్పి కేసీఆర్ మోటర్లకు మీటర్లు పెట్టాలని చూస్తున్నాడని ఆరోపించారు. కేసీఆర్ మోటార్లకు మీటర్లు పెడితే.. గుంజుకొచ్చుడు ఖాయం అన్నా రు. మోటర్లకు మీటర్లు పెట్టమని ఎవరూ చెప్పలేదన్నారు. తెలంగాణలో రైతు రాజ్యం... రామరాజ్యం రావాలని బండి సంజయ్ కోరారు.

## కేసీఆర్‌కు ఆ అర్హత ఉందా?

-మొదటి పేజి తరువాయి

పూర్తి చేస్తానంటే ప్రజలు నమ్మాలా? అని కిషన్ రెడ్డి విమర్శించారు. ఈ బూటకపు వాగ్దానాలన్నీ ముందస్తు ఎన్నికల ప్రణాళికలో భాగమే అని.. అందుకే కేసీఆర్ ఫాం హౌస్ ను వదిలి జిల్లాల పర్యటన చేస్తున్నారని కిషన్ రెడ్డి మండిపడ్డారు.

## కవితపై నుంచి దృష్టి మరల్చేందుకు కేసీఆర్ వైసీపీ నేతలతో కలిసి కుట్ర చేస్తున్నారు

-మొదటి పేజి తరువాయి

వ్యాఖ్యల వెనుక కేసీఆర్ ప్రయోజనాలు దాగి ఉన్నాయని తెలిపారు. జగిత్యాలలో ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ కుమార్తె కవిత రూ. లక్ష కోట్ల లిక్కర్ దందా చేశారని, కవిత ఢిల్లీ లిక్కర్ స్కాం నుంచి ప్రజల దృష్టి మరల్చేందుకే కేసీఆర్ వైసీపీ నేతలతో కలిసి కుట్రలు చేస్తున్నాడని బండి సంజయ్ ఆరోపించారు. రెండు రాష్ట్రాల సీఎంలు కలిసి డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. వారిద్దరూ కలిసే ఉన్నారని, కమీషన్లు పంచుకుంటారని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఏపీ సీఎంతో మాట్లాడి వైసీపీ నాయకుడితో ఈ వ్యాఖ్యలు చేయించారని వివరించారు. సజ్జల వ్యాఖ్యలతో తెలంగాణ సెంటిమెంట్ ను మళ్లీ రగిల్చేందుకు కేసీఆర్ ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.


## విజన్, వికాసానికే ప్రజలు పట్టం కట్టారు

## తెలుగు రాష్ట్రాలు మళ్లీ కలవడం అనేది తెలివి తక్కువ వాదన

-మొదటి పేజి తరువాయి

హితవు పలికారు. చరిత్రను వెనక్కి తిప్పడం ఎవరి వల్ల కాదని మంత్రి జగదీశ్ రెడ్డి స్పష్టం చేశారు. నాడు తెలంగాణ ప్రజల అభీష్టానికి వ్యతిరేకంగా ఆంధ్రాను బలవంతంగా కలిపారని, 60 ఏళ్ల పోరాటం తర్వాత తెలంగాణ రాష్ట్రం తనను తాను ఆవిష్కరించుకుందని పేర్కొన్నారు.

## హిమాచల్ ప్రదేశ్ లో ఒక్క సీటు గెలవలేకపోయిన ఆప్




హిమాచల్ ప్రదేశ్‌లో తొలిసారిగా అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన ఆమ్ ఆద్మీ పార్టీ ఒక్కటంటే ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోయింది. మొత్తం పోలింగ్ లో ఆ పార్టీ 1.10 శాతం ఓట్లను మాత్రమే సాధించింది. చాలా నియోజకవర్గాల్లో ఆ పార్టీకి నోటా కంటే తక్కువ ఓట్లు వచ్చాయి. డల్హౌసీ, కసుంప్టి, చోపాల్, అర్కి, చంబా, చురా వంటి నియోజకవర్గాల్లోనూ ఆప్ కంటే ఎక్కువ మంది ఓటర్లు నోటాకే ఓటు వేశారు. మొత్తం పోలింగ్ లో నోటా షేర్ 0.60గా ఉంది. 68 స్థానాలున్న హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీకి ఆప్ 67 స్థానాల్లో అభ్యర్థులను నిలబెట్టింది. రాష్ట్రంలో పెద్దగా పేరున్న నాయకులెవరూ లేకపోవడంతో ముందుగానే సీఎం అభ్యర్థిని ప్రకటించలేదు.

**కాంగ్రెస్ సూపర్ విక్టరీ**

హిమాచల్ ప్రదేశ్ లో కాంగ్రెస్ సూపర్ విక్టరీ కొట్టింది. మొత్తం 68 అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ 40 అసెంబ్లీ స్థానాలను దక్కించుకుంది. అధికార బీజేపీ 25 స్థానాల దగ్గరే ఆగిపోయింది. ఇండిపెండెంట్లు మాత్రం నాలుగు స్థానాల్లో గెలిచారు. బీజేపీ ఓటమిని అంగీకరించిన సీఎం జైరామ్ ఠాగూర్ గవర్నర్ కు తన రాజీనామా లేఖను సమర్పించారు.

**సంప్రదాయాన్నే ఫాలో అయ్యారు**

వాస్తవానికి హిమాచల్ ప్రజలు సంప్రదాయాన్నే ఫాలో అయ్యారని చెప్పొచ్చు. పవర్ గేమ్ లో ఐదేళ్లకో పార్టీని మార్చడం అక్కడి ఓటర్లకు అలవాటే. 1985 నుంచే ఆల్టర్ నేటివ్ ప్రభుత్వాన్ని ఎన్నుకుంటున్నారు. 2017లో బీజేపీని గెలిపిస్తే ఇప్పుడు కాంగ్రెస్ కు హిమాచల్ ప్రజలు పట్టం కట్టారు.

## వడ్ల కొనుగోలుపై కేంద్రం అవహేళన మాటలు

-మొదటి పేజి తరువాయి

చెప్పారని తెలిపారు. మోటర్లకు మీటర్లు పెట్టనందుకే రాష్ట్రానికి రావాల్సిన నిధుల్ని కేంద్రం ఆపిందని మంత్రి హరీష్ రావు ఆరోపించారు. సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం గట్లమాల్యాల గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ఈ యాసంగిలో కాళేశ్వరం నీళ్లను నంగునూరు పెద్ద వాగులో నింపుతామని మంత్రి హరీష్ రావు హామీ ఇచ్చారు.

## గుజరాత్‌లో బీజేపీ, హిమాచల్‌లో కాంగ్రెస్

-మొదటి పేజి తరువాయి

గెలుచుకోగా, ఆప్ 5 సీట్లకు మాత్రమే పరిమితమైంది. ఇతరులు నాలుగు స్థానల్లో విజయం సాధించారు. హిమాచల్ ప్రదేశ్ రాష్ట్ర ఓటర్లు ఎప్పటిలానే సాంప్రదాయానికే పట్టం కట్టారు. 1985 నుంచి ఇక్కడ ఏ పార్టీ కూడా వరుసగా రెండోసారి అధికారంలోకి రాలేదు. బీజేపీ, కాంగ్రెస్ లకు ఒక్కోసారి అధికారాన్ని కట్టబెడుతూ వస్తున్నారు. ఇప్పుడు కూడా దీనినే కొనసాగించారు. తాజా ఎన్నికల ఫలితాల్లో కాంగ్రెస్ కు 40 సీట్లు రాగా, బీజేపీకి 25, ఇతరులు మూడు స్థానాల్లో గెలుపొందారు.

**సీఎం పదవికి రాజీనామా చేసిన జైరాం ఠాకూర్**

హిమాచల్‌ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. ఆ పార్టీకి 39 సీట్లు వచ్చాయి. బీజేపీకి 28, ఇతరులు 2 స్థానాల్లో గెలుపొందారు. దీంతో హిమాచల్ ముఖ్యమంత్రి జైరాం ఠాకూర్ తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను గవర్నర్ ఆచార్య దేవ్‌ప్రత్‌కు అందజేశారు. హిమాచల్ లో 1985 నుంచి వరుసగా రెండుసార్లు ఏ పార్టీ కూడా అధికారంలోకి రాలేదు.

**ఓటమికి బాధ్యత వహిస్తూ రాజీనామా చేసిన రఘు శర్మ**

గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయానికి పూర్తి బాధ్యత వహిస్తూ ఆ రాష్ట్ర పార్టీ ఇన్‌ఛార్జ్ రఘు శర్మ తన పదవికి రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు పంపారు. "రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ అనూహ్య ఓటమికి పూర్తి నైతిక బాధ్యత వహిస్తూ ఇన్‌ఛార్జ్ పదవికి రాజీనామా చేస్తున్నాను. పార్టీ ఇన్‌ఛార్జ్‌గా నా రాజీనామాను దయచేసి ఆమోదించండి" అని లేఖలో పేర్కొన్నారు.

## నేడు బీఆర్ఎస్ ఆవిర్భావ కార్యక్రమం.

-మొదటి పేజి తరువాయి

ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, హాజరుకావాల ని ముఖ్యమంత్రి కోరారు. వీరితోపాటు.. జిల్లా పరిషత్ చైర్మన్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డిసిసిబి అధ్యక్షులు, డీసీఎంఎస్ అధ్యక్షులతో పాటు పార్టీ ముఖ్యులు అందరూ శుక్రవారం మధ్యాహ్నం లోపు తెలంగాణ భవనకు చేరుకోవాలని పార్టీ అధినేత సీఎం కేసీఆర్ తెలిపారు. టీఆర్ఎస్ పేరును బీఆర్ఎస్‌గా మార్చాలని ఈ ఏడాది దసరా పర్వదినం రోజున ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పార్టీ తరఫున కేంద్ర ఎన్నికల సంఘానికి లేఖ రాసిన విషయం విదితమే. ఎట్టకేలకు కేసీఆర్ రాసిన లేఖపై కేంద్ర ఎన్నికల సంఘం నిర్ణయం తీసుకుంది. టీఆర్ఎస్‌ను భారత్ రాష్ట్ర సమితిగా మారుస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం ఆమోదం తెలిపింది. పార్టీ మార్పునకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నుంచి కేసీఆర్‌కు అధికారికంగా లేఖ అందింది. దీంతో పార్టీ నాయకులు, శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విడిపోయిన రాష్ట్రాలను ఎలా కలుపుతారు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రాష్ట్ర విభజ న, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అంశాలపై ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యా ఖ్యల పట్ల వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షు రాలు స్పందించారు. సజ్జల వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్టు తెలిపారు. సజ్జల వ్యాఖ్యలు అర్థం లేనివని పేర్కొన్నారు. నేడు తెలంగాణ ఒక వాస్తవం అని, ఎంతోమంది బలిదానాలు, ఎంతో మంది త్యాగాల ఫలితంగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ అని వివరించారు.

రెండు రాష్ట్రాలూ కలవడం అసాధ్యం అని షర్మిల స్పష్టం చేశారు. కొన్ని ఘటనలు చరిత్రలో ఒకేసారి జరుగుతాయి... విభజిత రాష్ట్రాలను మళ్లీ ఎలా కలుపుతారు? అని ప్రశ్నించారు. "మీరు ధ్యాస పెట్టాల్సింది రెండు రాష్ట్రాలను కలపడం మీద




కాదు. మీ ప్రాంత అభివృద్ధి మీద ధ్యాస పెట్టాలి. మీ హక్కుల కోసం పోరాటం చేయండి, మీ ప్రాంతానికి న్యాయం చేయండి. అంతేకానీ తెలంగాణ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడడం మీకు తగదు" అని సజ్జలకు హితవు పలికారు.

## ఆప్ ఇక జాతీయ పార్టీ

-మొదటి పేజి తరువాయి

చేస్తూ గుజరాత్ లో విష ప్రచారం చేయలేదు. గత 75 ఏళ్ల నుంచి దేశంలో తిట్ల రాజకీయమే జరిగింది. మేం అభివృద్ధి కేంద్రంగా రాజకీయాలు చేస్తున్నం. అభివృద్ధి గురించే ప్రజలతో మాట్లాడాం. అందుకే మమ్మల్ని నమ్మి ఓట్లు వేశారు" అని కేజ్రీవాల్ పేర్కొన్నారు.

"గుజరాత్ ప్రజలు మమ్మల్ని ఎంతో ఆదరించారు. వాళ్లకు రుణపడి ఉంటా. ఈ ఎన్నికల్లో గుజరాత్ నుంచి ఎంతో నేర్చుకున్నాం" అని చెప్పారు. ఇప్పుడు ఆప్ ఒక జాతీయ పార్టీగా ఆవిర్భవించిందన్నారు. ఆప్ ను జాతీయ పార్టీగా మార్చేందుకు కృషిచేసిన వారందరికీ కేజ్రీవాల్ ధన్యవాదాలు తెలిపారు. " ఎన్నికలు వస్తాయి.. పోతాయి.. మనం ప్రజా సేవ చేయడానికి సదా సిద్ధంగా ఉండాలి.. ఆపదలో , కష్టాల్లో ఉన్నవారికి సాయపడుతూ ముందుకు సాగండి.. ఓట్లు కూడా మనకు వచ్చి తీరుతాయి" అని ఆయన వ్యాఖ్యానించారు.

## టీఆర్ఎస్ ఇక బీఆర్ఎస్

-మొదటి పేజి తరువాయి

భారత్ రాష్ట్ర సమితిగా మారుస్తూ ఈసీ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఎన్నికల సంఘం ఆమోదం తెలిపింది. పార్టీ మార్పునకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం నుంచి కేసీఆర్‌కు అధికారికంగా లేఖ అందింది. దీంతో పార్టీ నాయకులు, శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

**అక్టోబర్ 5న బీఆర్ఎస్‌కు నాంది..**

ఈ ఏడాది అక్టోబర్ 5న దసరా శుభఘడియల్లో టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా కేసీఆర్ ప్రకటించిన విషయం తెలిసిందే. దేశ ప్రజల అభ్యున్నతిని కాంక్షిస్తూ తెలంగాణ సీఎం కేసీఆర్ నూతన జాతీయ పార్టీని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సమితి పేరునే భారత రాష్ట్ర సమితిగా మారుస్తూ తెలంగాణ భవన్ వేదికగా కేసీఆర్ అధికారిక ప్రకటన చేశారు. టీఆర్ఎస్ పేరును మారుస్తూ దసరా రోజున నిర్వహించిన పార్టీ సర్వసభ్య సమావేశంలో తీర్మానం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు 283 మంది టీఆర్ఎస్ ప్రతినిధులు ఆ తీర్మానంపై సంతకం చేశారు. దీంతో 21 ఏండ్ల టీఆర్ఎస్ ప్రస్థానంలో మరో మలుపు చోటు చేసుకుంది. సుమారు 8 రాష్ట్రాలకు చెందిన నేతలు కూడా టీఆర్ఎస్ సర్వసభ్య సమావేశానికి హాజరయ్యారు అని కేసీఆర్ ఆ రోజున తీర్మాన ప్రతిని చదివి వినిపించారు.

## రామచంద్ర భారతికి బెయిల్...

-మొదటి పేజి తరువాయి

గూడ జైలుకు పోలీసులు తరలించారు. అంతకుముందు.. మొయినాబాద్ ఫాం హౌస్ కేసులో నిందితులు రామచంద్ర భారతి, నందకుమార్ ఉదయం చంచల్ గూడ జైలు నుంచి విడుదలయ్యారు. అలా విడుదల అయ్యారో లేదో జైలు బయటే ఇద్దరిని బంజారా హిల్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బంజారాహిల్స్ పోలీసు స్టేషన్‌లో నమోదైన ఫిర్యాదుల ఆధారంగా వారిద్దరిని మళ్లీ అదుపులోకి తీసుకున్నారు. నకిలీ ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్ కేసులో రామచంద్ర భారతిని, చీటింగ్ కేసులో నందకుమార్‌ను హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఇద్దరికి షౌకత్ నగర్ ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఇద్దరు నిందితులను పోలీసులు నాంపల్లి కోర్టులో హాజరు పరిచారు. నందకుమార్ బెయిల్

## గుజరాత్ ఫలితాలు పూర్తిగా కాంగ్రెస్ వైఫల్యమే

ఆంధ్ర, తెలంగాణ మళ్లీ కలవడం అనేది తెలివి తక్కువ ఆలోచన అని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. విభజన చట్టం అసంబద్ధమని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు. తెలంగాణ రాష్ట్రం ఆకస్మికంగా వచ్చింది కాదని..ఎన్నో పోరాటాల ఫలితంగా వచ్చిందన్నారు. ఆంధ్ర, తెలంగాణ మళ్ళీ కలవడం అనేది అసంభవమని తెలిపారు. అలాంటి అవకాశం ఉంటే మద్రాస్ లో మళ్ళీ ఆంధ్రను కలపమని అడగొచ్చన్నారు. గుజరాత్ ఫలితాలు పూర్తిగా కాంగ్రెస్ వైఫల్యమని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. దిక్కు లేని పరిస్థితుల్లో గుజరాత్ ప్రజలు బీజేపీకి ఓటు వేశారని మంత్రి జగదీశ్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఢిల్లీలో ప్రత్యామ్నాయం ఉంది కాబట్టి ప్రజలు ఆప్ ని గెలిపించారని చెప్పారు. జాతీయ స్థాయిలో ప్రత్యామ్నాయం అవసరమని ఈ ఎన్నికలు తెలియజేస్తున్నాయన్నారు. రాహుల్ గాంధీ బీజేపీ కార్యకర్తలా మారాడని ఆరోపించారు. అభివృద్ధి అనే పదం వినడానికి బీజేపీ ఇష్టపడదని విమర్శించారు. బీజేపీ వచ్చిన తర్వాతనే దేశంలో ఆకలి పెరిగిందని మండిపడ్డారు. వ్యాపారులను, నిర్మాణ రంగాలను టార్గెట్ చేసి ఉపాధి అవకాశాలు దెబ్బ తీయాలని కేంద్ర ప్రభుత్వం దాడులు చేస్తోందని మంత్రి జగదీశ్ రెడ్డి ఆరోపించారు.

# మన ఊరు మన బడి పనులు నాణ్యత ప్రమాణాలతో వెంటనే పూర్తి చేయాలి






- వీడియో కాన్ఫరెన్స్ లో సూర్యాపేట జిల్లా కలెక్టర్ పాల్గొలు హేమంత్ కేశవ్ తో
- రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మన ఊరు మన బడి పాఠశాలల అభివృద్ధి పనులపై హైదరాబాదు నుండి విద్యాశాఖ ఆధ్వర్యంలో సాయంత్రం రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విద్యాశాఖ సెక్రటరీ వాకాటి కరుణ , సంచాలకులు దేవసేన తదితర ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో సమీక్షించారు మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలోచన నుండి వచ్చిన ప్రతిష్టాత్మకమైన మన ఊరు మనబడి కార్యక్రమం అన్నారు. నిధులకు కొరత లేదని పాఠశాలలలో నాణ్యత మైన పనులు చేపట్టి క్రీడా ప్రాంగణం తో పాటు పాఠశాలను అన్ని సౌకర్యాలతో అందంగా తీర్చిదిద్దాలన్నారు. అవసరమైన చోట గ్రంథాలయాలు ఏర్పాటు చేయాలన్నారు. ప్రతి పాఠశాలకు సోలార్ విద్యుత్ కనెక్షన్ ఉండి తీరాలన్నారు. పాఠశాలల పరిశుభ్రత గ్రామపంచాయతీ బాధ్యత తీసు కొన్ని ఎలా చర్యలు తీసుకోవాలని అధికారులకు తెలియజేశారు. పనులు పూర్తయిన వాటి బిల్లులు మంజూరయ్యే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కలర్స్, బ్లాక్ బోర్డ్స్, కిచెన్ షెడ్, గ్రీనరీ, డైనింగ్ హాల్, తదితర 12 రకాల పనుల పూర్తిగా నాణ్యత ప్రమాణాలతో చేస్తామని ఆయన అన్నారు. సాధ్యమైనంత త్వరగా పనులు పూర్తి చేయుటకు పకడ్బదీగా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్ , డిఈఓ అశోక్, పి ఆర్ ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, రమేష్, మన ఊరు మన బడి ప్రత్యేక అధికారులు సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# ఘన సన్మానం






జనగామ జిల్లా కొడకండ్ల మండలం కేంద్రంలో గురు వారం రోజున ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం వారోత్సవాల సందర్భంగా కొడకండ్ల మండల్ మహాత్మాగాంధీ ఉపాధి పథకం లో దివ్యాంగులకు ఎక్కువ పని దినాలు కల్పించినందున ఈరోజు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన వారోత్సవాల్లో భాగంగా ఏపీవో నరిగే కుమారస్వామి గౌడ్ కు జిల్లా కలెక్టర్ గారు అడిషనల్ కలెక్టర్ గారి చేతుల మీదిగా ప్రశంస పత్రం ఇచ్చి సత్కరించడం జరిగింది. ఇకనుండి మండలంలో ఇంకా అధిక సంఖ్యలో దివ్యాంగులకు ఉపాధి కల్పించాలని అందరూ దివ్యాంగులకు అవేర్నెస్ చేసి ఉపాధి హామీ పథకంలో వాళ్లకు అనుకూలమైన పనులు కల్పించాలని, వారికి పల్లె ప్రకృతి వనాలలో బృహత్ పీపీవీ లో నర్సరీలలో వాచర్లగా పెట్టాలని ఆదేశించడం జరిగింది. ఇకముందు ఇంకా అతి ఉత్సాహంగా పనిచేయాలని ప్రోత్సహించడం జరిగింది. ఈ సన్మాన సత్కారం ఏడునూతుల పంచాయతీ కార్యదర్శి, ఉపేందర్ మొండ్రాయి ఫీల్డ్ అసిస్టెంట్ మోతిరా%శీ%, నర్సింగాపురం దివ్యాంగురాలు జీడి చంద్రకళ వందరోజులు పూర్తయినందున వారిని కూడా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమాలు డి ఆర్ డి ఏ పీడీ రామిరెడ్డి, ఐకెపి ఈజిఎస్ సిబ్బంది వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# సంకుల స్థాయి కేల్ కుధ్ సమావేశానికి హాజరైన ఎమ్మెల్యే.



కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని శ్రీ సరస్వతి షిషు మందిర్ పాఠశాలలో సంకుల స్థాయి ఖేల్ కుద్ సమావేశానికి జుక్కల్ నియోజక వర్గ ఎమ్మెల్యే ప్యానల్ స్పీకర్ హనుమంత్ సిందే హాజరై గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులకు సరస్వతి మాత ప్రర్తన గీతాన్ని ఒక పాటంగా కాకుండా. దాన్ని అర్తన్ని వివరిస్తూ విద్యార్థులకు నేర్పలని అన్నారు. సందర్భంగా పాఠశాల అభివృద్ధి కై తనవంతుగ పది లక్షల రూపాయలను అందజేస్తామని వారు అన్నారు. సందర్భంగా కార్యక్రమంలో, పాఠశాల మాజీ అధ్యక్షులు మాజీ జెడ్పిటిసి ప్రతాప్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్ లక్ష్మి బాబు సింగ్, ఎంపిపి కవిత విజయ్,పిట్లం సర్పంచ్ విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# కుడ...కుడ లో బస్తీ దవాఖాన ను ప్రారంభించిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి



సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వైద్య రంగంలో ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న చర్యలతో నే ప్రజలకు ప్రభుత్వ వైద్యం పై విశ్వాసం పెరిగిందని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట లో 1 వ వార్డ్ కుడ కుడ లో బస్తీ దవాఖానాను మంత్రి ప్రారంబించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ బస్తీలలో సుస్తీని పొగొట్టేందుకు బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు వారి బస్తీలలోనే ప్రభుత్వ వైద్య సేవలు అందించేందుకు బస్తీ దవాఖానలు ఏర్పాటు చేస్తున్నామని, బస్తీ దవాఖానల ద్వారా మంచి వైద్యం తో పాటు పైసా ఖర్చు లేకుండా వైద్యం, 120 రకాలపరీక్షలు, మందులు అందుతున్నాయన్నారు.ప్రజలకు మెరుగైన వైద్యం కోసం, పేద ప్రజలకు ఇంటి వద్దే ఉచిత వైద్యం అందించాలనే సంకల్పంతో ముఖ్యమంత్ర కెసిఆర్ బస్తీ దవాఖానలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. బస్తీ దవఖానాల్లో డాక్టర్, నర్స్ తో పాటు సపోర్టింగ్ స్టాఫ్ అందుబాటులో ఉంటారని తెలిపారు. 2014 కు ముందు గత పాలకుల హయం లో మాములు రోగాలకు కూడా ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలంటే నే భయపడటం తో పాటు ప్రజలు అనేక అంటు వ్యాధుల తో ఇబ్బంది పడిన పరిస్థితులు ఉండేవన్న మంత్రి కేసీఆర్ ముఖ్యమంత్రి అయ్యాక ఆరోగ్య స్థితి గతుల విషయం లో అనేకమైన అభివృద్ధి జరిగిందని మంత్రి అన్నారు. ఎక్కడి కక్కడ మెడికల్ కళాశాలలు, ఏర్పాటు చేసి పేదలకు నాణ్యమైన వైద్యం ను అందిస్తున్నారని కొనియాడారు. గతం లో ప్రసూతి కోసం ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్ళాలంటే ఆమడ దూరం పారిపోయే రోజుల నుండి ప్రసూతి అంటే ప్రభుత్వ ఆసుపత్రులకే వెళ్ళాలనుకునే విధంగా వైద్యం రంగం అభివృద్ధి జరిందన్నారు. మండల కేంద్రాల్లో , మారుమూల ప్రాంతాల్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు నిత్యంపెరుగుతున్న రోగుల తాకిడే ప్రభుత్వ వైద్యం పట్ల ప్రజలకు ఉన్న నమ్మకానికి నిదర్శం అని మంత్రి అన్నారు. వైద్యం, విధ్య విషయం లో ఏ సమాజం అయితే ముందు ఉంటదో ఆ సమాజం ను మంచి సమాజం గా గుర్తింపు లభిస్తుందన్న మంత్రి , ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న వైద్య రంగం కోసం తీసుకున్న అనేక పథకాలు, చర్యల తో రాష్టం ఆరోగ్య తెలంగాణ గా మారిందని అన్నారు. ముఖ్యమంత్రి ఆకాంక్షల కు అనుగుణంగా ప్రతీ ఒక్కరూ బస్తీ దవాఖాన లను సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి పిలుపు నిచ్చారు. అనంతరం బస్తీ దవాఖాన లో మంత్రి జగదీష్ రెడ్డి వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

కార్యక్రమం లో మున్సిపల్ ఛైర్మెన్ పెరుమాళ అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ పుట్టా కిషోర్, పెన్ పహాడ్ ఎంపిపి నెమ్మాది బిక్షం, గుర్రం సత్యనారయణ రెడ్డి, కొండపల్లి దిలీప్ రెడ్డి , శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులను పరిశీలించిన మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి.





మహేశ్వరం నియోజకవర్గ పరిధిలో భాగంగా పలు అభివృద్ధి పనులను మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పరిశీలించారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ అల్మాస్ గూడా లోని 3వ డివిజన్ మరియు బాలాపూర్ లో 15వ డివిజన్ అంజిరెడ్డి కాలనిలో డ్రైనేజీ, సీసీ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రజా సమస్యలను తక్షణ పరిష్కారం చేస్తామని మేయర్ అన్నారు. ప్రజా అభివృద్ధి చేయడమే పక్షంగా పనిచేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి రెడ్డి, కార్పొరేటర్ రామిడి మాధురి విరకర్ణారెడ్డి, ఏఈఈ రాంప్రసాద్ రెడ్డి, నాయకులు సురకర్ణా రెడ్డి మరియు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ మంత్రిని కలిసిన

## తెలంగాణ ఉద్యమకారుడు గోనెమోని శివశంకర్,

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిరాల గ్రామానికి సంబంధించి రెండో వార్డ్ లో గత రెండు మూడు సంవత్సరాల నుండి డ్రైనేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తక్షణమే సమస్య పరిష్కరించాలని కోరుతూ రావిరాల గ్రామం రెండవ వార్డు నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు గోనెమోని శివశంకర్ పాశం ప్రకాష్ పిట్టల రవి పాశం జనార్ధన్ మంత్రిని కలిసి సమస్యను పరిష్కరించాలని కోరారు. రావిరాల గ్రామం లో శ్రీ లక్ష్మీ హోటల్ నుండి పాశం వెంకటేష్ ఇంటి వరకు, కటికే ప్రకాష్ ఇంటి నుండి పెద్ద కొంగర నరసింహ, డాక్టర్ రఫిక్ ఇంటి వరకు డ్రైనేజ్ సమస్య ఉన్నందున ఈ సమస్యను తక్షణమే పరిష్కరించవలసిందిగా మంత్రి సబితా ఇంద్ర రెడ్డి గారిని కోరారు.ఈ కార్యక్రమంలో రెండో వార్డు నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు గోనెమోని శివశంకర్ పాశం ప్రకాష్ పిట్టల రవి పాశం జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీలో చేరిన నాయకులు బిజెపి నాయకులు కాదు


- ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పురుగుల అన్నం పురుగుల చారు ఇది విద్యాశాఖ నిర్లక్ష్యం
- తుక్కుగూడ మున్సిపల్ బిజెపి పార్టీ నాయకులు జాపాల సుధాకర్



తుక్కుగూడ మున్సిపాలిటీలో ఇమామ్గూడ గ్రామంలో నుండి 300 మంది యువకులు చేరారని ప్రగల్బాలు పలుకుతున్న టిఆర్ఎస్ నాయకులు చేరిన వారిలో ఒక్కరు కూడా బిజెపి నాయకులు లేరని వాళ్లందరూ కూడా టిఆర్ఎస్ కార్యకర్తలని తుక్కుగూడ మున్సిపల్ బిజెపి పార్టీ నాయకులు జాపాల సుధాకర్ అన్నారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ అందరికీ తెలిసిన విషయం బిజెపి వాళ్ళు టిఆర్ఎస్ లో కలిశారని ఆనందపడటం తప్ప అభివృద్ధి చేయని సబితా ఇంద్రారెడ్డి రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి అయిన సబితా ఇంద్రా రెడ్డి విద్యా శాఖను ఎక్కడ పట్టించుకుంటున్నారని ఆయన ప్రశ్నించారు. మహేశ్వరం నియోజకవర్గంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పురుగుల అన్నం పురుగుల చారు ప్రతి స్కూల్లో దర్శనమిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు మహేశ్వరం నియోజకవర్గం లో విద్యార్థులు వెళ్లి పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసేంతవరకు వచ్చిందంటే మన విద్యా వ్యవస్థ ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు అన్నారు. విద్యాశాఖ మంత్రి స్కూల్ లను ఏమాత్రం అభివృద్ధి చేశారో చెప్పండి టిఆర్ఎస్ పాత నాయకులకు కండువాలు కప్పి బిజెపి వాళ్ళు చేరాలని ఆనందపడటం తప్ప చేసేది ఏమీ లేదని ప్రజలకు అర్థమవుతుందని ఆయన అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ నుండి ఒక్క బిజెపి కార్యకర్త కూడా టిఆర్ఎస్ పార్టీలో చేరలేదన్నారు.మొట్టమొదటగా గెలిచేది మహేశ్వరం బీజేపీ అభ్యర్థి టిఆర్ఎస్ పార్టీ నుండి పెద్ద ఎత్తున బిజెపి పార్టీలో కలిసే టైం అతి తొందరలో ఉందని ముందుగా సుధాకర్ అన్నారు. ముందుగా ప్రభుత్వ పాఠశాల అభివృద్ధి చేస్తే బాగుంటుందని అన్నారు.

# బిజెపి గుజరాత్ ఎన్నికల్లో గెలుపు పట్ల విజయోత్సవ సంబరాలు

- మాజీ సింగల్విండో చైర్మెన్ కొలన్ శంకర్ రెడ్డి



న్నికల ఫలితాలలో గుజరాత్ రాష్ట్రంలో బిజెపి చరిత్రాత్మక మైన కనీవినీ ఎరుగని బారి మెజార్టీ తో 7 వ సారి విజయంసాధించిన సందర్భంగా బిజెపి నాయకులు చిల్లంపల్లి రాజశేఖర్ ఆధ్వర్యంలో జరిగిన విజయోత్సవ సంబరాలలో ముఖ్యఅతిధులుగా బిజెపి మాహేశ్వరం అసెంబ్లీ రాష్ట్రనేత మాజీ సింగల్విండో చైర్మెన్ కొలన్ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశప్రధాని నరేంద్రమోడీ, కేంద్ర హొంశాఖమంత్రి అమిత్ షా ల నాయకత్వాన్ని గుజరాత్ ప్రజలు సంపూర్ణ మద్దత్తుతో బలపరచి భారీ విజయాన్ని ఇవ్వడం బిజెపి కి మరింత బలం చేకూరిందనిఅన్నారు, ఈ స్పూర్తి తో తెలంగాణ లో కూడా రాబోవు ఎన్నికల్లో విజయం సాధిస్తుందని అన్నారు తెలంగాణ లో నిశ్శబ్ద విప్లవం రూపంలో బిజెపి అనుకూల పవనాలు ఉన్నాయని అన్నారు,ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు రామిడి మహేందర్రెడ్డి, ధనలక్ష్మి, నాగభూషన్, శ్రీకాంత్, ప్రభాకర్ రెడ్డి,పుల్లారెడ్డి, సంతోష్, కృష్ణ లు పాల్గొన్నారు

# దేశ రాజకీయాలలో బిఅర్ఎస్ పార్టీ నూతన శకానికి నాంది

- టిఆర్ఎస్ పార్టీ రాష మాజీ కార్యదర్శి కప్పాటి పాండురంగారెడ్డి



తెలంగాణ రాష్ట్ర సమితి పేరును.." భారత్ రాష్ట్ర సమితి " గా ఆమోదిస్తూ.. కేంద్ర ఎన్నికల సంఘం నిర్మాణయం పట్ల టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి కప్పాటి పాండురంగా రెడ్డి అర్షం వ్యక్తం చేసారు.

భారతదేశానికి కేసీఆర్ నాయకత్వం ఎంతో అవసరమని,అప్పుడే తెలంగాణలోని సంక్షేమ పథకాలు దేశవ్యాప్తంగా అమలయ్యే వీలుంటుందని టిఆర్ఎస్ పార్టీ రాష మాజీ కార్యదర్శి కప్పాటి పాండురంగారెడ్డి తెలిపారు.తరతరాలుగా దోపిడీకి గురవుతున్న తెలంగాణను ప్రత్యేక రాష్ట్రం చేయాలని 14 ఏండ్ల అవిశ్రాంత పోరాటం చేసిన యోధుడు సీఎం కేసీఆర్ అని ఆయన గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

చరిత్ర గతిని మలుపు తిప్పగల సామర్థ్యం గొప్ప రాజనీతిజ్ఞుడైన కేసీఆర్కే ఉన్నది. సమకాలీన సమస్యలపై ఆయనకు ఉన్న అవగాహన, విషయ పరిజ్ఞానం, హిందీ, ఆంగ్లం, ఉర్దూ, తెలుగు భాషలపై ఆయనకున్న పట్టు అసాధారణం. దేశమంతా అబ్బురపడేలా తెలంగాణలో పాలన అందిస్తున్న కేసీఆర్.. జాతీయ రాజకీయాల్లోకి వస్తే తమ జీవితాలు కూడా బాగుపడతాయని దేశ ప్రజలంతా ఎదురుచూస్తున్నారు. రాష్ట్రాన్ని సాధించి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రస్థానంలో నిలిపి,తెలంగాణ అభివృద్ధి ఫలాలు అందరికీ దక్కేలా చేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని కప్పాటి పేర్కొన్నారు. కేంద్రంలోని మోదీ పాలనలో దేశంలో పంటలకు సరైన మద్దతు ధరలేక, కేంద్రం ప్రభుత్వం నుంచి సహకారం అందక రైతులు ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నారని ధరల పెరుగుదలతో సామాన్యుడి భతుకు భారంగా మారింది, డాలర్ ముందు రుపాయి చిన్న పోతుంది చమురు దరల పెరుగుదల చుక్కలు చూపిస్తున్నాయని పన్నుల మోతతో మద్యతరగతి కుటుంబాలు కుదేలవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.. స్వరాష్ట్రంలో రైతుబంధు, రైతు బీమా, ఉచిత విద్యుత్తు వంటి అనేక పథకాలను సీఎం కేసీఆర్ తీసుకురావడంతో వ్యవసాయం పండుగలా మారిందని కప్పాటి ప్రకటనలో తెలిపారు. దేశం మత ఘర్షణలు లేకుండా వ్యవసాయం, ఆహార భద్రత త్రాగునీరు, సాగునీరు, ఉపాధి ఇలా అనేక రంగాల్లో భారత దేశం ముందడుగు వేయాలంటే కేసీఆర్ నేతృత్వంలో బిఅర్ఎస్ జాతీయ పార్టీ గా రాజకీయాల్లో నవ శకానికి నాంది అవుతుంది దేశ పురోగాభివృద్ధి సాధ్యమవుతుందని, భారత దేశ ముఖచిత్రం మారుతుంది విజన్ ఉన్న నాయకుడని ఇప్పటికే అన్ని వర్గాల ప్రజలు అన్ని రాష్ట్రాల ప్రజలు కేసీఆర్ను నమ్ముతున్నారని మనకున్న వనరులు మనం వాడుకుని ప్రంపంచానికి మన సత్తా సాటాలని పాండురంగారెడ్డి అన్నారు.

## హిమాచల్ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ గెలుపు సాధించడం పట్ల విజయోత్సవ సంబరాలు

- జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీ యండి అప్జల్ బేగ్



హిమాచల్ ప్రదేశ్ లో జరిగిన శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్దులు బారి మెజారిటీతో గెలుపొందిన సందర్భంగా కందుకూరు మండలం కేంద్రంలో జిల్లా మైనారిటీ జనరల్ సెక్రటరీ యండి అప్జల్ బేగ్ ఆద్వర్యంలో బాణా సంచా పేల్చి స్విట్ల్ పంచి హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో నియోజకవర్గం నాయకులు ఖాజా మొయినొద్దీన్, మండలం మైనారిటీ చైర్మన్ సయ్యద్ అజీజ్, ఉపసర్పంచ్ ఎగ్గిడి వెంకటేష్,సీనియర్ నాయకులు గుంద్ర సుధాకర్ రెడ్డి, వరికుప్పల బాబు,బుక్క పాండు రంగా రెడ్డి, కత్తుల వెంకటేష్, సూరసాని రాంరెడ్డి, సరికొండ జగన్, కందడి శ్రీశైలం, సరిగారి మాధవ్ రెడ్డి, పాపగాళ్ల రవి, సభవత్ గణేష్, ఆలేరు ప్రభాకర్, నక్కబోతు రాజకుమార్, ఎండి అసాద్, మణికంత, ఎస్.కె మహమూద్, రవి, నవీన్, సంగం సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఏ బడి, కాలేజీ బాగుందో విద్యా శాఖ మంత్రి చెప్పాలి

- తెలంగాణ బడుల్లో చదువులు లేవు - ఆకలికి అన్నం లేదు
- స్కూల్ టు యూనివర్సిటీ వరకూ విద్యావ్యవస్థను నాశనం చేశారు
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు



తెలంగాణ రాష్ట్రంలో ఏ బడి, ఏ కాలేజీ, ఏ యూనివర్సిటీ బాగుందో విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి చెప్పాలని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ డిమాండ్ చేశారు. పురుగుల అన్నం పెడుతున్నారని మీర్పేట్ పోలీస్ స్టేషన్ లో 4వ తరగతి చిన్నారి ఫిర్యాదు చేయటంపై స్పందించారు. సబితమ్మ ఇలాకా మహేశ్వరం నియోజకవర్గంలోనే స్కూల్స్ లో ఈ దుస్థితి ఉంటే రాష్ట్రవ్యాప్తంగా ఎంత ఘోరంగా ఉన్నాయో అర్థం చేసుకోవచ్చని శ్రీరాములు మండిపడ్డారు. తెలంగాణ మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు వారి పిల్లలకు ఇలాంటి భోజనమే పెడుతున్నారని అందెల ప్రశ్నించారు. బుద్ధి, జ్ఞానం, సిగ్గు శరం ఉండాలని పాలకులపై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ అధికారంలోకి రాగానే అవినీతికి పాల్పడిన ప్రతీ ఒక్కరిని చర్లపల్లికి పంపుతామని హెచ్చరించారు. బాసర, ఉస్మానియా, కాకతీయ నుంచి ప్రతీ బడిలో విద్యార్థులు గోస పడుతున్నారని అందెల శ్రీరాములు యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు.

త్వరలోనే బడుల గతి - విద్యార్థుల దుస్థితిపై మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా కార్యచరణ రూపొందించి పెద్ద ఎత్తున ఆందోళనలకు దిగుతామని శ్రీరాములు తెలిపారు.

## అయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న

- మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్





మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట, జలపల్లి లో అయ్యప్ప భక్తులు నిర్వహించిన మహాపడి పూజ మహోత్సవంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీలో గొరిగె మల్లేష్, శ్రీకాంత్ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన పడిపూజలో పాల్గొని అయ్యప్ప స్వామి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జల్ మున్సిపాలిటీ బీజేపీ నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు అల్మాస్ గూడ చైతన్య హిల్స్ లో రామిడి వెంకటరెడ్డి నూతన గృహంలో జరిగిన శబరిమలై వాసుడి పడిపూజ క్రతువులో పాల్గొన్నారు అందెల. గురుస్వాముల ఆశీస్సులు తీసుకున్నారు శ్రీరాములు. ఈ పూజలో బడంగ్ పేట కార్పొరేషన్ నాయకులు, అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

### ఘనంగా నిర్వహించిన దత్తాత్రేయ జయంతి వేడుకలు.

కామారెడ్డి జిల్లా పిట్లం మండలంలోని, గౌరారం గ్రామంలో దత్తాత్రేయ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం దత్తాత్రేయ పూజా కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు ప్రసాదాలు అందజేశారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ అనసూయ శంకర్ ఆలయ నిర్వాహకులు సారనారాయణ మరియు దత్తు భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మరియు దత్తాత్రేయ మందిర నిర్మాణానికి జుక్కల్ ఎమ్మెల్యే హనుమాన్ సిందే, శ్రద్ధ చూపి ఆలయ నిర్మాణానికి కృషి చేయాలని, గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేస్తాం

## జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్





ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు పెంపొందించేందుకు వీలుగా మన ఊరు - మన బడి కార్యక్రమం కింద చేపడుతున్న పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం సాయంత్రం రాష్ట్ర విద్యా శాఖ కార్యదర్శి కరుణ, పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ దేవసేనలతో కలిసి రాష్ట్ర విద్యా శాఖా మంత్రి సబితా ఇంద్రారెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో మన ఊరు - మన బడి పనులపై సమీక్ష జరిపారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో 9123 పాఠశాలలను ఎంపిక చేయగా, అందులో 96 శాతం బడులకు పరిపాలనాపరమైన అనుమతులు ఇచ్చామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. 30 లక్షల పైచిలుకు విలువ కలిగిన పనులు చేపట్టాల్సి ఉన్న 257 బడులను మినహాయిస్తే మిగతా పాఠశాలల్లో పనులు ప్రారంభమై వివిధ దశల్లో కొనసాగుతున్నాయని వివరించారు. ఇప్పటికే 300 బడులలో సివిల్ వర్క్స్ అన్ని పూర్తయ్యి, పెయింటింగ్ కూడా పూర్తి చేసుకోగలిగామని, కలెక్టర్లు, ఇంజనీరింగ్ విభాగం, విద్యా శాఖ అధికారుల ప్రత్యేక చొరవతోనే ఇది సాధ్యమైందని మంత్రి ఈ సందర్భంగా అభినందించారు. మరో 400 పాఠశాలల్లో పెయింటింగ్ పనులు జరుగుతున్నాయని అన్నారు. ఇదే తరహాలో మిగితా మంజూరీ తెలిపిన అన్ని పాఠశాలల్లోనూ త్వరితగతిన పనులను పూర్తి చేసేలా కృషి చేయాలని సూచించారు. మన ఊరు - మన బడి కార్యక్రమానికి నిధుల కొరత ఎంతమాత్రం లేదని, పనులు చేపట్టిన వెంటనే నిధులను విడుదల చేస్తున్నామని గుర్తు చేశారు. వారం క్రితమే రూ. 100 కోట్లు విడుదల చేశామని, గురువారం ఒక్క రోజులోనే ఎఫ్.టీ.ఓ లు జెనరేట్ అయిన వాటికి సంబంధించి రూ. 40 కోట్లు డ్రా అయ్యాయని తెలిపారు. నిధులు అందుబాటులో ఉన్నందున పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి గడువులోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. ఈ నెలాఖరు నాటికి ప్రతి మండలంలో కనీసం రెండు పాఠశాలల్లో పనులన్నీ సంపూర్ణంగా జరిగేలా చూడాలన్నారు. మార్చి నెలాఖరు నాటికి మొత్తం 9123 పాఠశాలల్లోనూ పనులు పూర్తయ్యేలా ప్రణాళికాబద్ధంగా పర్యవేక్షణ జరపాలని, పనుల్లో నాణ్యతా లోపాలకు తావు ఉండకూడదని సూచించారు. 30 లక్షల పైచిలుకు విలువ కలిగిన పనులను కూడా స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో గ్రౌండింగ్ జరిగేలా కృషి చేయాలన్నారు. బ్లాక్ బోర్డుల స్థానంలో గ్రీన్ బోర్డులు ఏర్పాటు చేయడం, డ్యూయల్ డెస్క్ లు, నేమ్ బోర్డ్స్ వంటి వాటి పైనా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. ఐదు వేల ప్రాథమిక పాఠశాలలకు లైబ్రరీలను మంజూరు చేస్తూ, పుస్తకాలు, సామాగ్రిని సమకూర్చనున్నామని తెలిపారు. దీనిని దృష్టిలో పెట్టుకుని సాధ్యమైనంత త్వరగా లైబ్రరీల కోసం అవసరమైన గదులను ఎంపిక చేయాలని, డిసెంబర్ నెలాఖరు నాటికి ఎంపిక చేసిన బడులలో లైబ్రరీలు ప్రారంభం కావాలని సూచించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, మొదటి విడతగా జిల్లాలో మంజూరీ తెలిపిన మొత్తం 464 పాఠశాలల్లోనూ గడువులోపు పనులన్నీ పూర్తయ్యేలా చర్యలు తీసుకున్నామని మంత్రి దృష్టికి తెచ్చారు. ప్రతి మండలానికి 2 చొప్పున మోడల్ స్కూల్స్ 27 మండలాల్లో 57 మోడల్ స్కూల్స్ అందులో 18 పాఠశాలల్లో అన్ని పనులు పూర్తి అయినవని తెలిపారు. మిగతా పాఠశాలల్లో డిసెంబర్ చివరి నాటికి పెయింటింగ్ పనులు పూర్తి చేస్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్సులో జిల్లా విద్యాశాఖ అధికారి సుశీందర్ రావు, ఈఈ పిఆర్ సురేష్ చంద్రరెడ్డి, డీఈలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు



**మహబూబాబాద్ :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, పేదల పెన్నిధి మహు-బాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి గారి జన్మదినం పురస్కరించుకుని గూడూరు మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గూడూరు మండల కేంద్రంలో ఘనంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గూడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బొల్లికొండ మధు,బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి చిట్టె వెంకన్న,జిల్లా సహాయ కార్యదర్శి అర్రెమ్ వీరస్వామి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ఎడ్ల నరేష్ రెడ్డి,మండల సీనియర్ నాయకులు కోరే కుమారస్వామి, గోపాగాని మహేందర్,గూడూరు మేజర్ గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు హెచ్చు శివ,పొనుగోడు గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్యం లక్ష్మీనారాయణ,సీతానగరం గ్రామ పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి,గుండెంగా గ్రామ పార్టీ అధ్యక్షులు భోజి,కొట్టేం శ్రీను,ఈరు,నాగేల్లి వెంకన్న,తొగరు ఎల్లయ్య,జర్పుల శ్రీను,పాషా తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరికలు

**ఇబ్రహీంపట్నం :** యాచారం మండలం మంతన్ గౌరెల్లి గ్రామ ఉప సర్పంచ్ ఎన్. రమేష్ , వార్డు సభ్యులు ఎస్. సునీతా-రవీందర్ ముఖ్యమంత్రి కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాలు, ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధికి ఆకర్షితులై తెరాస మండల అధ్యక్షులు కర్నాటి రమేష్ గౌడ్ ఆద్వర్యంలో సిపిఎం పార్టీ నుండి 10మంది కాంగ్రెస్ మరియు సిపిఎం నాయకులతో తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో టిఆర్ఎస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి సమక్షంలో చేరారు. చేరిన వారిలో ముఖ్యులు జి.సురేష్,ఎన్. బిచ్చ,ఎన్.లల్లు,బి.జంగయ్య,ఎన్. రమేష్,ఎన్.చందు,కె.లల్లు,ఆర్.కుమార్,కె.లల్లు తదితరులు చేరారు. ఈ



కార్యక్రమంలో మండల టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పశ్చ భాష, పిఏసియస్ చైర్మన్ రాజేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ కారింగి యాదయ్య, డైరెక్టర్ నరేంద్ర, గ్రామ శాఖ అధ్యక్షులు బిక్కు నాయక్, ప్రధాన కార్యదర్శి హాజీఖాన్,వార్డు సభ్యులు యట శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాజు నాయక్, ఓరుగంటి యాదయ్య, శంకర్ నాయక్, భజన్ నాయక్, నాయకులు రమేష్ నాయక్, వి. జంగయ్య, బి.జంగయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో విస్తరణ శంకుస్థాపనకు మండల ప్రజలు తరలి రావాలి

### యాచారం మండల జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య

**ఇబ్రహీంపట్నం :** యాచారం మండల జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య గురువారం మండల కేంద్రంలో మాట్లాడుతూ శుక్రవారం రోజు ఉదయం 09:00 గంటలకు రాయదుర్గం నుండి శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో విస్తరణ(2వ దశ మెట్రో రైల్) పనులకు భారత రాష్ట్ర సమితి పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేయనున్నారు.

శంకుస్థాపన అనంతరం తెలంగాణ పోలీస్ గ్రౌండ్స్ లో సీఎం కేసీఆర్ సభలో ప్రసంగించనున్నారు.

ఈ కార్యక్రమాలకు జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, పార్టీ శ్రేణులు, బంటీ యూత్ ఫోర్స్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

కావున ఉదయం 08:00 గంటల వరకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి రాగలరని యాచారం మండల జెడ్పీటీసీ తెలిపారు.

## లింగంపల్లిలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక....

- ముఖ్య అతిథిలుగా పాల్గొన్న ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ...



**బచ్చన్నపేట మండల :** ఎమ్మార్పీఎస్ సంస్థ గత నిర్మాణంలో భాగంగా బచ్చన్నపేట మండలంలోని లింగంపల్లి గ్రామంలో నూతన కమిటీని ఎన్నిక చేయడం జరిగింది..ఈ కమిటీ ఎన్నికకు ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ జనగామ జిల్లా కన్వీనర్ పైస రాజశేఖర్ మాదిగ పాల్గొని మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ సంస్థ గత నిర్మాణాల కోసం జిల్లాలోని ప్రతి గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీలు వేయడం జరుగుతుందని వారు అన్నారు.మాదిగలకు విద్యా ఉద్యోగ అవకాశాలు వచ్చేది ఎస్సీలను ఏబిసిడిలు వర్గీకరించడం వల్లేనని లేకపోతే మాదిగలు మాదిగ ఉపకులాలు తీవ్రంగా నష్టపోతారని వారు అన్నారు.వర్గీకరణ పోరాటంలో నిలబడి సాధించుకోవాలని పిలుపునిచ్చారు.ఎం ఆర్పీ యస్ లింగంపల్లి గ్రామ అధ్యక్షులు: బొడ్డు నవీన్ మాదిగ,ఉపాధ్యక్షులు: కర్రె రాజు మాదిగ,ప్రధాన కార్యదర్శి: ముచనపల్లి కుమార్ మాదిగ, కార్యదర్శిలు:కర్రె కిషన్ మాదిగ, కర్రె భాస్కర్ మాదిగ,సభ్యులు: బొడ్డు ఆంజనేయులు మాదిగ,కర్రె ప్రవీణ్ మాదిగ,మొద్దు బాబు మాదిగ లను ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు...

### సోనియా గాంధీ పుట్టినరోజు కార్యకర్తలు విజయవంతం చేయాలి.

తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా డోర్నకల్ నియోజవర్గం కాంగ్రెస్ పార్టీ బాధ్యులు పీసీసీ సభ్యులు మాలోత్ నెహ్రూ నాయక్ ఆదేశాల మేరకు ఈరోజు ఉదయం 10 గంటలకు సీరోల్ మండలం కేంద్రంలో సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు కేంద్రం లో నిర్వహించబడును కాబట్టి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మండల నాయకులు,సర్పంచ్ ,ఎంపీటీసీ సభ్యులు,వార్డు కౌన్సిలర్లు యూత్ కాంగ్రెస్ నాయకులు వార్డు ఇన్చార్జిలు కాంగ్రెస్ పార్టీ అభిమానించే ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త హాజరై యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుకుంటున్న కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ బానోతు రాందాస్ నాయక్ అన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com